క్లుప్తంగా

బ్యాంకు సేవలను వినియోగించుకోవాలి

స్టేషన్‌ఘన్‌పూర్: గ్రామాల్లో ఐసీఐసీఐ, ఏపీజీవీ బ్యాంకులు అందిస్తున్న సేవలను ప్రజలు వినియోగించుకోవాలని మేనేజర్లు నెహ్రూ, సురేష్ అన్నారు. మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో స్థానికులకు స్టేషన్‌ఘన్‌పూర్ వీబీడీఎస్ వారి ఆధ్వర్యంలో జన సురక్ష క్యాంపు అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీబీడీఎస్ క్లస్టర్ కోఆరినేటర్ నాగబండి సంతోష్‌గుప్తా అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. బ్యాంకుల సిబ్బంది శోభన, వంశీ, ఇప్పగూడెం కారోబార్ శ్రీనివాస్, నీల రాకేష్, పోకల చందర్, భార్గవి పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత



తరిగొప్పుల: మండలంలోని అంకుషాపూర్ గ్రామానికి చెందిన శివరాత్రి రాజు చిన్నతనంలో ప్రమాదవశాత్తు ఎడమకాలు కోల్పోయాడు. కాగా, నడవలేని స్థితిలో ఉండగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపూరి కిరణ్‌కుమార్ గౌడ్ బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లాడు. దీంతో రాజుకు కృత్రిమ కాలు ఏర్పాటు కోసం సీఎం సహాయనిధి నుంచి రూ.1.25 లక్షల ఎల్‌ఓసీ మంజూరు చేయించి అట్టి పత్రాన్ని బాధిత కుటుంబసభ్యులకు మంగళవారం అందజేశారు. చందర్, మధు గుప్త, శ్రీను, శ్రీనివాస్, రాములు, కొమురెల్లి, మల్లేషం పాల్గొన్నారు.

పేదల పక్షపాతి సీఎం

బచ్చన్నపేట: పేదల పక్షపాతి సీఎం రేవంత్‌రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన చొప్పరి సత్తయ్యకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ రూ. 60 వేల చెక్కును ఆయన అందజేసి మాట్లాడారు. వంచ వెంకట్‌రెడ్డి, కొంక కనక రాజు, కుందారపు మధు, కమలాకర్, చెంద్రయ్య, నరేష్‌రెడ్డి, కృష్ణమూర్తి, కృష్ణ, సిద్దులు, యాదగిరి, నర్సయ్య పాల్గొన్నారు.

ఎంపీకి ఆహ్వానం

చిల్పూరు: మండలంలోని చిన్నపెండ్యాలలో నూతనంగా నిర్మించిన భక్త మార్కండేయస్వామి విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు నవంబర్ 16 నుంచి 18 వ తేదీ వరకు నిర్వహించనున్నారు. కాగా, కార్యక్రమానికి హాజరు కావాలని వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరిలకు వేర్వేరుగా ప్రతిష్ఠాపన కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రాలను అందజేశారు. పేరాల రాజమౌళి, బత్తుల రాజన్‌బాబు, కుమారస్వామి, రాజమౌళి, రాంబాబు, నారాయణ ఉన్నారు.

కార్మిక పక్షపాతి సీపీఎంను ఆదరించాలి

స్టేషన్‌ఘన్‌పూర్: కార్మిక పక్షపాతి సీపీఎంను ప్రజలు ఆదరించి ప్రజా ఉద్యమాలకు బాసటగా నిలవాలని ఆ పార్టీ మండల కార్యదర్శి మునిగెల రమేశ్ అన్నారు. ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో సీపీఎం పట్టణ మహాసభను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. దేశంలో ఆర్థిక అసమానతలు పోవాలంటే కమ్యూనిజం బలపడాలని, ప్రజలంతా కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయాలని ఆయన కోరారు. భాస్కర్, మంద మహేందర్, అంజయ్య, లక్ష్మణ్, బోసు రాజు పాల్గొన్నారు.

కాపర్‌వైర్ చోరీ

లింగాలఘణపురం: మండలంలో రెండు, వనపర్తిలో రెండు 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి అందులోని కాపర్‌వైర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం రాత్రి చోరీ చేశారు. ఉదయం రైతులు వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి చూడగా ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి అందులోని కాపర్‌వైర్‌ను దొంగిలించిన విషయం గుర్తించి ట్రాన్స్‌కో ఏఈ శంకరయ్యకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై ఎస్సై శ్రావణ్‌కుమార్‌ను వివరణ కోరగా ఇంకా ఫిర్యాదు ఎవరు చేయలేదని తెలిపారు.

హర్షం

జనగామ రూరల్: హైదరాబాద్‌లోని గాంధీ ఘాట్ వద్ద భారీ మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ జిల్లా అధ్యక్షుడు కన్న పరశురాములు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ నిర్ణయాన్ని అభినందిస్తూ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న కార్యక్రమంలో భాగంగా మంగళవారం జనగామలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శ్రీనివాస్, కృష్ణ, నర్సింహులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే ధ్యేయం

నర్మెట: రాష్ట్ర ప్రభుత్వం గ్రామాభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నదని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో హైస్కూల్ నుంచి గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు నిర్మిస్తున్న సీసీ రోడ్లకు భూమి పూజ చేసి మాట్లాడారు. లక్ష్మీనారాయణ, శ్రీధర్, జయరాంనాయక్, శ్రీనివాస్ ఉన్నారు.

పత్తి తీతకు కూలీల కొరత

- రోజు కూలి రూ.300 నుంచి రూ.350
- కూలీల కోసం పక్క గ్రామాలకు పరుగు



ఇబ్రహీంపూర్‌లో కూలీల కొరతతో చేనుపైనే ఉన్న పత్తి

రఘునాథపల్లి: పత్తితీత పనులకు కూలీల కొరతతో మండలంలోని పత్తి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో దాదాపు 23 వేల ఎకరాల్లో పత్తి సాగు చేశారు. సద్దులు, దసరా, వర్షాల నేపథ్యంలో పత్తి తీయక పోవడంతో చేనుపైనే ఉండిపోయింది. పత్తి విరగబూసి నేల మీదకు జారుతుండటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే రైతులందరూ ఒకే సారి పత్తి ఏరుతుండటంతో కూలీల సమస్య వేధిస్తోంది. విధిలేక కొందరు రైతులు పక్క గ్రామాల నుంచి వాహనాలు ఏర్పాటు చేసి రప్పించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. పత్తి తీస్తే కిలోకు రూ.10 నుంచి రూ.12 ఇస్తున్నా, రోజు కూలి రూ.300 నుంచి రూ.350 చెల్లించినా కూలీలు రావడం లేదని రైతులు వాపోతున్నారు. కొన్ని చోట్ల తప్పని పరిస్థితుల్లో కూలీలకు ముందుగానే అడ్వాన్స్‌లు చెల్లించి వాహనాలు ఏర్పాటు చేసి పత్తితీతకు తీసుకెళ్తున్నారు.

ప్రతీ ఇంట్లో ఔషధ మొక్కలు నాటాలి



ఔషధ మొక్కలపై అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి మనోజ్‌కుమార్

దేవరుప్పుల: ప్రతీ ఒక్కరూ తమ ఇంట్లో ఔషధ మొక్కలను నాటుకోవాలని వైద్యాధికారి మనోజ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని చిన్నమడూరు పల్లెదవాఖానాలో ధన్వంతరి ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుర్వేద మొక్కలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో హైమావతి, నర్సమ్మ, లలిత, గర్భిణీస్త్రీలు, మహిళా సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అయుర్వేదంపై అవగాహన కలిగి ఉండాలి

పాలకుర్తి టౌన్: విద్యార్థులు అయుర్వేదంపై అవగాహన కలిగి ఉండాలని కొడకండ్ల అయూష్ వైద్యాధికారి ప్రీతి అన్నారు. మండల కేంద్రంలని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ధన్వంతరి ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా వైద్యశిబిరం నిర్వహించారు. విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించిన మందులు పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ స్వరూప, హెల్త్ సూపర్‌వైజర్ ఉష,వైద్య సిబ్బంది ఎస్‌ఎస్ కోటిలింగం అన్నారు.

బాణసంచా షాపులకు అనుమతి తప్పనిసరి



చిల్పూరు: బాణసంచా షాపును పరిశీలిస్తున్న సీఐ శ్రీనివాస్‌రెడ్డి

కొడకండ్ల/చిల్పూరు/పాలకుర్తిటౌన్: దీపావళి పండుగను పురస్కరించుకొని ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అనుమతి లేకుండా బాణసంచా విక్రయించకూడదని పాలకుర్తి, జనగామ రూరల్, పాలకుర్తి సీఐలు గట్ల మహేందర్‌రెడ్డి, ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి సూచించారు. సోమవారు వారు వేర్వేరుగా మాట్లాడారు. అనుమతులు లేకుండా బాణసంచా విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని, చట్టంలో పెర్కొన్న విధంగా సంబంధిత శాఖల అనుమతులు తప్పక తీసుకుని నిబంధనల పాటిస్తూ విక్రయాలు చేపట్టుకోవాలని, అనుమతులు లేకుండా బాణసంచా నిల్వ చేసినా విక్రయాలకు పాల్పడినా తమకు సమాచారం ఇవ్వాలని వారు కోరారు.

బాణసంచా షాపుల పరిశీలన

చిల్పూరు: చిన్నపెండ్యాల గ్రామంలో పోలీసుల అనుమతితో ఏర్పాటు చేసిన బాణసంచా షాపును మంగళవారం రాత్రి జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ పరిశీలించారు. నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

ఘన్‌పూర్‌లో..

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో దీపావళి పర్వదినం సందర్భంగా వ్యాపారులు ఏర్పాటు చేసిన బాణసంచాల విక్రయ దుకాణాన్ని సీఐ జి.వేణు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాణసంచాలు విక్రయించే వ్యాపారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఫైర్ సేఫ్టీ నిబంధనల్ని పాటించాలని ఆయన సూచించారు.

ఖాళీ సీసాలో పెట్రోలు, డీజిల్ పోస్తే చర్యలు

పాలకుర్తి టౌన్: పెట్రోలు బంకుల్లో ఖాళీ సీసాలలో పెట్రోలు, డీజిల్ పోస్తే బంకు యజమాన్యంపై కఠిన చర్యలు తీసకుంటామని సీఐ గట్ల మహేందర్ రెడ్డి హెచ్చరించారు. పోలీస్‌సేష్టన్‌లో పెట్రోల్ బంకు యాజమానులతో సమవేశం నిర్వహించారు. ఈ సంద్భంగా సీఐ మాట్లాడుతూ పెట్రోల్ బంకుల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. పాలకుర్తి, దేవరుప్పులు ఎస్సైలు దూలం పవన్‌కుమార్, లింగారెడ్డి, సృజన్‌కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి



చిల్పూరు: లింగంపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రవీందర్

చిల్పూరు: రైతులకు గిట్టు ధర కల్పించేందుకు ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని ఐకేపీ డీపీఎం కవిత అన్నారు. మండలంలోని లింగంపల్లి గ్రామంలో మంగళవారం ఐకేపీ గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని మాజీ సర్పంచ్ ఏదునూరి రవీందర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీయం ఈద రమేష్‌కుమార్, ఏడో నజీరుద్దీన్, వీఏఓ ఏదునూరి రమాదేవి, రాధిక, అనూష, రవళి, కండ్లకోలు బాలరాజు, అపరాదపు రాజు, కంకటి రాజన్న, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

రఘునాథపల్లి: మండలంలోని కోడూర్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు మంగళవారం ప్రారంభించారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఐకేపీ సీసీలు సంపత్, ఎల్లస్వామి, వీఓఏ లావణ్య, నాయకులు, హమాలీ సంఘం సభ్యులు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

వడిచర్లలో..

లింగాలఘణపురం: మండలంలోని వడిచర్లలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కల్లూరి శివకుమార్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని కోరారు. మాజీ జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, తహసీల్దార్ రవీందర్, ఏఓ వెంకటేశ్వర్లు, మార్కెట్ డైరెక్టర్లు మోహన్, శ్రీలతారెడ్డి, నాయకులు నాగేందర్, రాజశేఖర్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

పాలకుర్తి: రైతుల ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ గోనె మైసి రెడ్డి అన్నారు. ఎల్లరాయని తొర్రూరు పరిధిలోని తిర్మలగిరి, శాతపురం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. సంస్థ ఉపాధ్యక్షులు బానోత్ రాంధన్, తిర్మలగిరి మాజీ సర్పంచ్ బక్క పుల్లయ్య, డైరక్టర్ ఈర్ల రాజు, ముస్కు సుధాకర్, ఏఈవో దీపక్, కార్యదర్శి రణధీర్, స్టాఫ్ అసిస్టెంట్ రాజేందర్, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి కృషి



పాలకుర్తి టౌన్: మండంలోని గూడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని ప్రముఖ విద్యావేత్త, మాజీ ఎమ్మెల్సీ చుక్క రామయ్య కుమారుడు ఎస్‌ఆర్‌ఐ చుక్క శ్రీనివాస్ అన్నారు. మంగళవారం తన స్వగ్రామమైన మండలంలోని గూడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శ్రీనివాస్‌తోపాటు సీనియర్ సంపాదుకుడు కొండు భట్ల రామచంద్రమూర్తితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడూతూ పాఠశాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య, పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయుల, గ్రామస్తులు వైట్ల లక్ష్మీపతి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేయాలి



చొక్కయ్యను సన్మానిస్తున్న డీఈఓ రాము

జనగామ రూరల్: ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేయాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.లింగారెడ్డి, డీఈఓ రాము అన్నారు. మండలంలోని వెంకిర్యాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బత్తిని చొక్కయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా జరిగిన అభినందన సభలో వారు ముఖ్యఅతిథులుగా పాల్గొన్న మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనాలోచిత, విద్యా వ్యతిరేక విధానాలతో ప్రభుత్వ విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురి అవుతుందన్నారు. పెండింగ్ డీఏలను విడుదల చేస్తానని, పీఆర్సీ ప్రకటిస్తానని, విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తానని ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టకోలేదన్నారు. గోపాల కృష్ణ, నాయకులు ఇప్ప రాంరెడ్డి, దివాకర్ రెడ్డి, సోమయ్య, రిటైర్డు ప్రొఫెసర్ వెంకట్రాజం, మాజీ సర్పంచ్ లక్ష్మి నర్సయ్య, పాల్గొన్నారు.

అభినందనీయం

జఫర్‌గఢ్/చిల్పూరు: అంగన్‌వాడీ కేంద్రాల్లో అయాలు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఐసీడీఎస్ సూపర్ వైజర్లు అన్నారు. మంగళవారం జఫర్‌గఢ్, చిల్పూరు, మల్కాపూర్‌లలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన ఆయాలను ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు సన్మానించి వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆయాల సేవలన కొనియాడారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



ఆర్థికసాయం అందజేస్తున్న రాజయ్య



బచ్చన్నపేట: బియ్యం అందజేస్తున్న నాయకులు

రఘునాథపల్లి: మండలంలోని శ్రీమన్నారాయణపురం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు తిప్పారపు భాస్కర్ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం విదితమే. మంగళవారం మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య శ్రీమన్నారాయణపురం చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మృతుడి సతీమణికి రూ.10 వేల సాయం అందజేశారు.

బియ్యం అందజేత

జఫర్‌గఢ్: మండల కేంద్రమైన జఫర్‌గఢ్ గ్రామ శివారు అల్యాబాద్‌లో ఇటీవల మృతి చెందిన కుంటాల ఉప్పలయ్య కుటుంబానికి ఆర్టీసీ డ్రైవర్ పట్టాపూరి దాస్ 25 కిలోల బియ్యం మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. యూత్ కాంగ్రెస్ నాయకులు మామిడాల మధు, తీగల నాగరాజు, ఎండీ ఉమేర్ తదితరులు ఉన్నారు.

తమ్మడపల్లిలో..

బచ్చన్నపేట: మండలంలోని తమ్మడపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు బెల్లంకొండ మహేశ్వర్ మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబానికి నాయకులు అమురవేణు 50 కిలోలు, సానిక రాజు 25 కిలోల బియ్యం అందజేశారు.

సంతాపం

పాలకుర్తి: పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గోరంతల భాస్కర్(40) అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, మంగళవారం గ్రామంలో ఆయన మృతదేహానికి పలువురు పూల మాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబానికి సంతాపం తెలిపారు. కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు బిర్రు సోమేశ్వర్, మాజీ సర్పంచ్ సోమన్న, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకుడు గోనె మహేందర్ రెడ్డి, అనుముల రమేశ్, కొనకటి ఎల్లయ్య, సింగిరెడ్డి స్వామి, ముసుకు కేశవరావు, రాములు, యాకన్న, ముస్కు రాము, కోతి హరీశ్‌లు ఉన్నారు.

నివాళి

రఘునాథపల్లి: మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన రాష్ట్ర కిసాన్‌సెల్ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు లింగాల సుభాష్‌చందర్‌రెడ్డి ఇటీవల గుండెపోటుతో హఠాన్మరణం చెందిన విషయం విధితమే. కాగా, మంగళవారం మృతుడి స్వగృహంలో జరిగిన దశదినకర్మలో వివిధ పార్టీల నాయకులు పాల్గొని సుభాష్‌చందర్‌రెడ్డి చిత్ర పటం వద్ద నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు మారుజోడు రాంబాబు, గుడి వంశీధర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్, డాక్టర్ సుగుణాకర్‌రాజు, దిలీప్‌రెడ్డి, కోళ్ల రవిగౌడ్, మాసాన్‌పల్లి లింగాజీ తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన

లింగాలఘణపురం: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం–4ను మంగళవారం తహసీల్దార్ రవీందర్ పరిశీలించారు. సోమవారం గ్రీవెన్స్‌లో గ్రామస్తులు దారిలేక మూతపడిన అంగన్‌వాడీ కేంద్రాన్ని తెరిపించాలని ఫిర్యాదు చేయడంతో తహసీల్దార్ సందర్శించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ సర్వే నంబర్ పరిశీలన, సమీపంలోని ప్లాటుదారుని వివరణ, చుట్టుపక్కల వారి వాగ్మూలం తీసుకుని తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

స్నేహ పూర్వకంగా మెలగాలి



బచ్చన్నపేట: సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారితో పోలీసులు స్నేహ పూర్వకంగా మెలగాలని జనగామ ఏసీపీ పార్థసారథి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో తనిఖీల్లో భాగంగా రికార్డులను పరిశీలించారు. అలాగే స్టేషన్ చుట్టూ పరిసరాలను పరిశీలించి, క్వార్టర్స్ చూశారు. పోలీస్ సిబ్బందికి సంబంధించిన కిట్లను పరిశీలించి కేసుల ఫైళ్లను కూడా తనిఖీ చేశారు. పోలీసులతో మార్చ్ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్టేషన్‌కు వచ్చిన కేసులను సత్వరమే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉంచొద్దని సూచించారు. నర్మెట సీఐ అబ్బయ్య, ఎస్సై ఎస్‌కే హమీద్, హెడ్ కానిస్టేబుల్ నర్సిరెడ్డి, కానిస్టేబుళ్లు ఎండీ. జమాలుద్దీన్, రాకేష్, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, విద్యాలక్ష్మి పాల్గొన్నారు.

మహాసభను జయప్రదం చేయండి




జనగామ రూరల్: పట్టణంలో నవంబర్ 11న కామాక్షి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న 20వ సీపీఎం పట్టణ మహాసభను జయప్రదం చేయాలని పార్టీ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం పట్టణ కార్యాలయంలో ఆయన నాయకులతో కలిసి మహాసభల కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. పట్టణ కమిటీ సభ్యులు బాల్నె వెంకట మల్లయ్య పందిళ్ల కళ్యాణి, పల్లెర్ల లలిత, శాఖ కార్యదర్శిలు ఎండీ గౌసియా కొలిపాక వెంకటలక్ష్మి, బండ రమాదేవి, చింతల శ్రీదేవి, గంపల సురేష్, కచ్చ గళ్ళ వెంకటేష్, మాదాసి సుధాకర్, మల్లమ్మ, సమ్మక్క, తిమోతి సంధ్యారాణి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నియామకం



జనగామ: కాంగ్రెస్ జిల్లా చేనేత విభాగం ఉపాధ్యక్షుడిగా కూరపాటి శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నియామక పత్రాన్ని ఆయనకు అందజేశారు. డీసీసీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు నియామక పత్రం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ వీవర్ సెల్ అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్, జిల్లా వీవర్ సెల్ అధ్యక్షుడు సామల పరమేశ్వర్, నాయకులు బాలరాజు, వెంకటేశ్వర్లు, బాబు ఉన్నారు.

సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా చంద్రశేఖర్



బచ్చన్నపేట: కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్‌గా బండనాగారం గ్రామానికి చెందిన ఇజ్జగిరి చంద్రశేఖర్‌ను నియమితులయ్యారు. ఈ మేరకు డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నియామక పత్రాన్ని మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ దాసరి క్రాంతికుమార్, మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి ఉన్నారు.

వీహెచ్‌పీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మోహనకృష్ణ భార్గవ



జనగామ: జనగామ జిల్లా విశ్వహిందూ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ మోహనకృష్ణ భార్గవను నియమిస్తూ వీహెచ్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు బొజ్జనపల్లి నరసింహ మూర్తి సోమవారం ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తనపై విశ్వాసంతో అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తిస్తామన్నారు.

మండల కమిటీ అధ్యక్షుడిగా మహేశ్



లింగాలఘణపురం: యాదవ హక్కుల పోరాట సమితి మండల కమిటీ అధ్యక్షునిగా జీడికల్‌కు చెందిన కొండబోయిన మహేశ్, ఉపాధ్యక్షుడిగా గుమ్మడవెల్లికి చెందిన సంగి వెంకటేశ్వర్లును జిల్లా కమిటీ అధ్యక్షుడు తాటికొండ వెంకటేశ్ నియమించారు. మంగళవారం మండలంలోని జీడికల్‌లో యాదవ హక్కుల పోరాట సమితి మండల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షఉపాధ్యక్షుడు మాట్లాడుతూ యాదవ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. మండల అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర, జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

సంక్షిప్త సమాచారం

బచ్చన్నపేట తహసీల్దార్‌గా ప్రకాశ్‌రావు

బచ్చన్నపేట: మండల తహసీల్దార్‌గా ప్రకాశ్‌రావు మంగళవారం బాధ్యతలను చేపట్టారు. ఇక్కడ పని చేసిన మహిపాల్‌రెడ్డి దేవరుప్పుల మండలానికి బదిలీ కాగా, స్టేషన్ ఘన్‌పూర్‌లో డీఏఓగా పని చేస్తున్న ప్రకాష్‌రావు ఇక్కడకు బదిలీపై వచ్చారు.


కమిటీ ఎన్నిక



అధ్యక్ష, కార్యదర్శులు ఆగయ్య, ఉప్పలయ్య

నర్మెట: టీఎస్‌యూటీఎఫ్ మండల నూతన కమిటీని మండల కేంద్రంలోని సెకండరీ పాఠశాలలో ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు నిర్వాహణాధికారిగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు. మండల అధ్యక్షుడిగా కూరోజు ఆగయ్య, ప్రధాన కార్యదర్శిగా బిర్రు ఉప్పలయ్య, ఉపాధ్యక్షుడిగా పొట్టబత్తిని భాస్కర్, మహిళా అధ్యక్షురాలుగా బివగి ఇందిర, కోశాధికారిగా పిక్కిలి యాదగిరి, కార్యదర్శులుగా శ్రావణ్, రజిని, దామోదర్, ఆడిట్ కమిటీ మెంబర్‌గా వెంకటేష్ తదితరులను ఎన్నుకున్నారు.

టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడిగా బాబయ్య



బాబయ్య, రమేశ్

పాలకుర్తి టౌన్: టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడిగా వీరమళ్ల బాబయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నికకు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు ఎన్నికల అధి కారిగా వ్యవహరించారు. టీఎస్‌యూటీఎఫ్ మండల ఉపాధ్యక్షులుగా ఎన్ పద్మ, కూటికంటి శ్రీని వాస్, ప్రధాన కార్యదర్శిగా చిదురాల రమేష్, కోశాధికారిగా తమ్మి మధు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం

దేవరుప్పుల: బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని టీపీసీసీ సభ్యుడు డాక్టర్ లక్ష్మీ నారాయణనాయక్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నల్లకుంటతండాలో కాంగ్రెస్‌పార్టీ కార్యకర్త మోహన్‌నాయక్ మృతిచెందగా అతని మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. శ్రీరాములు, పాండుకృష్ణ, నాగరాజు ఉన్నారు.

సన్మానం

దేవరుప్పుల: బదిలీపై వచ్చిన తహసీల్దార్ ఎం.మహిపాల్‌రెడ్డికి మంగళవారం సిబ్బంది స్వాగతం పలికి సన్మానం చేశారు. దేవరుప్పులలో తహసీల్దార్‌గా విధులు నిర్వర్తించిన హుస్సేన్ జనగామకు బదిలీపై వెల్లగా మహిపాల్‌రెడ్డి దేవరుప్పులకు వచ్చారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు రాజు, ఆంధ్రయ్య, సీనియర్ అసిస్టెంట్ కృపాకర్ రెడ్డి, జూనియర్, రికార్డు అసిస్టెంట్‌లు శ్రీధర్, భాగ్య, వెంకటేష్, మంజుల, మహేందర్, సర్వేయర్ అరుణజ్యోతి పాల్గొన్నారు.

పశువులకు టీకాలు తప్పనిసరి



జనగామ రూరల్: పశువులకు వచ్చే సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు వాటికి తప్పనిసరిగా టీకాలు వేయించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రాధాకిషన్ అన్నారు. మండలంలోని శామీర్‌పేటలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో మంగళవారం గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలను పశువులకు వేశారు. డాక్టర్ సుధారాణి, నర్సయ్య, శ్రీకాంత్, రాజయ్య, నర్సింహులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో పాలకుర్తి అగ్రస్థానం

కొడకండ్ల: గత రెండు నెలలుగా నాయకులు, కార్యకర్తలంతా కంకణబద్దులై బీజేపీ సభ్యత్వ నమోదు చేసి జిల్లాలోనే పాలకుర్తి నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలుపారని బీజేపీ క్రియాశీల సభ్యత్వ నమోదు నియోజకవర్గ ఇన్‌చార్జ్ నాగపురి రాజమౌళి గౌడ్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. శ్రీమాన్, కోటేశ్వర్, కన్నయ్య, అజయ్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

జఫర్‌గఢ్: సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని మండలానికి చెందిన సమగ్ర శిక్ష ఉద్యోగులు కోరారు. ఈ మేరకు హిమ్మత్‌నగర్ పాఠశాలలో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డికి మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు.

కలెక్టర్‌కు వినతి

జనగామ రూరల్: పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని టీపీఎస్‌ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. మంగళవారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకారపు సురేష్, జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సోమేష్, లింగం, గూడ రమ్య, మహేందర్, సంతోష్, రాజేందర్ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

పాలకుర్తి టౌన్: మంగళవారం ఎస్సై దూలం పవన్ కుమార్ ఆధ్వర్యంలో వాహనల తనిఖీ చేపట్టారు. కాగా, మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల పాఠశాల సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒడిశా రాష్టానికి చెందిన యువకుడు ద్విచక్రవాహనంపై బ్యాగులో తరలిస్తున్న 22 కిలోల గంజాయిని పట్టుకున్నట్లు సమాచారం. పోలీసులను వివరణ కోరగా త్వరలోనే ఉన్నతాధికారులు పూర్తి వివరాలను ప్రకటిస్తారని తెలిపారు.